www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 64 | హైదరాబాద్ | గురువారం | 22-05-2025 | పేజీలు: 04 | వెల 2/-

## హయత్‌నగర్‌లో రోడ్డు ప్రమాదం.. ముగ్గురి దుర్మరణం

హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):

హైదరాబాద్ శివారు హయత్‌నగర్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. కుంట్లూరులో డీసీఎం, కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు మృతి చెందారు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి.

మృతులను కుంట్లూరుకు చెందిన పిన్నింటి చంద్రసేనారెడ్డి (24), చుంచు త్రినాథ్ రెడ్డి (24), చుంచు వర్షిత్ రెడ్డి (23)గా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన అలిమేటి పవన్ కల్యాణ్ రెడ్డిని చికిత్స నిమిత్తం హయత్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



## దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు

# రాజీవ్‌గాంధీ



రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన సీఎం రేవంత్

రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయడమే

హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):

భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సెక్రటేరియట్ ఎదురుగా ఆ మహనీయుడి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయడమేనని అన్నారు. ఆర్థిక సరళీకృత విధానాలకు మూలం రాజీవ్ గాంధీ.. పహల్గం ఘటన తర్వాత గాంధీ నీ.. 1971 లో పాకిస్తాన్ ను చెరపట్టిన ఇందిరా గాంధీని గుర్తు చేసుకున్నామని అన్నారు. పాకిస్తాన్ కి శాశ్వత గుణపాటం చెప్పారు ఇందిరా గాంధీ.

అంతర్జాతీయ ఉగ్రవాదం ముసుగులో వచ్చిన వాళ్ళను నియంత్రించారు ఇందిరా గాంధీ. పాకిస్తాన్ మీద యుద్ధం జరిగినప్పుడు అమెరికా మధ్యవర్తిత్వం కోసం వచ్చింది. మీకు తెల్లరంగు ఉందని... అజమాయిషీ అవసరం లేదని చెప్పారు. పహల్గం సంఘటన తర్వాత మోడీకి మద్దతుగా నిలబడ్డాం.. రాహుల్ గాంధీ, ఖర్గే, దేశ ప్రజలు మోడీకి అండగా ఉన్నారు. కానీ దురదృష్టవశాత్తు కేంద్రం అమెరికా అధ్యక్షుడు ఒత్తిడికి లొంగిపోయింది. వచ్చిన అవకాశం చేజార్చుకున్నారు మోడీ.. ట్రంప్ కి తలొగ్గాడు మోడీ.

రాహుల్ గాంధీనీ నిందించి.. చేతగాని తనం బయట పెట్టుకున్నారు.. కిషన్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు.. పహల్గం ఘటనకు అండగా మొదట బయటకు వచ్చింది మేము.. అప్పుడు కిషన్ రెడ్డి

...మిగితా2లో

## నిర్లక్ష్యమే కారణమే..?

గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంపై అధికార యంత్రాంగం సీరియస్ స్పందన

నాగ్‌పూర్ ఫోరెన్సిక్ ఇంజనీరింగ్ బృందం ప్రమాద స్థలాన్ని పరిశీలన

నీలేష్ అఖండ నేతృత్వంలోని బృందం టెక్నికల్ విశ్లేషణలో నిమగ్నం

చార్మినార్ పోలీసులు దర్యాప్తు వేగవంతం

ONGC, ఫైర్, GHMC, విద్యుత్, ఫోరెన్సిక్, గ్యాస్ సంస్థలకు లేఖలు పంపిన చార్మినార్ పోలీసులు







## దివాలా అయ్యింది తెలంగాణ ఆర్థిక వ్యవస్థ కాదు..

## రేవంత్ రెడ్డి ఆలోచనలు..




## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

ప్రభాకర్ రావును ప్రొక్లయిమ్డ్ అఫెండర్ గా ప్రకటించనున్న పోలీసులు




## ప్రజా ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారు..

- ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు
- తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారు
- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చట్టానికి అతీతులా




## ప్రధాని మోడీ చేతుల మీదుగా ‘అమృత్ భారత్ స్టేషన్ల’ ప్రారంభోత్సవం..!

- బేగంపేట రైల్వేస్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి
- భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద లక్ష కోట్ల వ్యయంతో 1300కు పైగా రైల్వేస్టేషన్ల పునరాభివృద్ధి




## పాలన చేతగాక కమిషన్లు, నోటీసుల పేరుతో

# కుట్రలు..

కేసీఆర్‌కు నోటీసులపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

దిక్కుతోచని పరిస్థితుల్లోనే కేసీఆర్‌కు నోటీసులు

ప్రజాపాలన కాస్త కమీషన్ల పాలనగా మారిందన్నారు




## నోరు అదుపులో పెట్టుకో.. కేటీఆర్ పై ఐలయ్య ఫైర్..!

కేటీఆర్ అధికారం పోయిన తర్వాత పిచ్చెక్కినట్టు ప్రవర్తిస్తున్నాడు

సీఎం రేవంత్ రెడ్డి గురించి అవాక్కులు, చావాక్కులు మాట్లాడటం తగదు

కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలి

కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలి "కులేశ్వరం"గా మారింది

బీఆర్ఎస్ పార్టీకి స్కాంల చరిత్ర ఉంది

కేటీఆర్ నోరు జారితే, నోటిని యాసిడ్‌తో కడుగుతాం.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**ప్రభాకర్ రావును ప్రొక్లయిమ్డ్ అఫెండర్ గా ప్రకటించనున్న పోలీసులు**

**హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇవాళ ప్రభాకర్ రావును ప్రొక్లయిమ్డ్ అఫెండర్ గా పోలీసులు ప్రకటించనున్నారు. పలుమార్లు విచారణకు పిలిచినా హాజరు కాకపోవడంతో ప్రొక్లయిమ్డ్ అఫెండర్ గా ప్రకటించనున్నారు. ప్రభకర్ రావు ను ప్రొక్లయిమ్డ్ అఫెండర్ గా ప్రకటించేందుకు మార్గం సుగమం అయ్యింది. హైదరాబాద్ పోలీసుల పిటిషన్ కు నాంపల్లి కోర్టు ఆమోదం తెలిపింది. కాగా జనవరిలోనే పోలీసులు పిటిషన్ దాఖలు చేయగా న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేశారు.

ఇరువర్గాల వాదనల అనంతరం కోర్టు తాజాగా తీర్పు ఇచ్చింది. ప్రభాకర్ రావు గడువులోపు న్యాయస్థానం ఎదుట హాజరుకావాలనీ ఆదేశించింది. గడువులోపు హాజరుకాకుంటే న్యాయస్థానం ప్రకటిత నేరస్థుడిగా గుర్తించనుంది. ప్రకటిత నేరస్థుడిగా ప్రకటిస్తే ప్రభాకర్ రావు స్థిర,చర ఆస్తులను జప్తు చేసే అవకాశం ఉంది. సాధారణ ప్రజలు ఎవరైనా ప్రభాకర్ రావును గుర్తిస్తే పట్టుకునేందుకు వీలు కలుగనుంది.




## దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ

**మొదటిపేజీ తరువాయి**

ఇంట్లో దుప్పటి కప్పుకుని పడుకున్నాడు.. మీ గొప్పలు చెప్పుకోండి.. మీ చేతగాని తనం కప్పిపుచ్చుకోవడం కోసం రాహుల్ గాంధీ పై నిందలు వేయడం మానుకో.. గాంధీ కుటుంబం దేశం కోసం రక్తం ఇచ్చారు.. రాజీవ్ గాంధీ విగ్రహంపై సంకుచిత స్వభావంతో మాట్లాడారు.. వాళ్ళ గురించి ఏం మాట్లాడం.. దేశం ఇప్పుడు.. ఇందిరా గాంధీ... రాజీవ్ గాంధీలను గుర్తు చేసుకున్నారు.. దేశ సమగ్రత విషయంలో కట్టుబడి ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## ప్రజా ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారు..

- **ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు**
- **తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారు**
- **మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చట్టానికి అతీతులా**

**హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):**



ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసి బీఆర్ఎస్ ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ కలిసి తెలంగాణలో పోటీ చేయబోతున్నాయని బాంబ్ పేల్చారు. ముగ్గురు కలిసి ఎన్ని కుట్రలు చేసినా ప్రజా ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తుందన్నారు. కెసిఆర్ కు కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధం లేదని చెప్పారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చట్టానికి అతీతులా? ఎంతో మంది మాజీ ముఖ్యమంత్రులు జైలుకి వెళ్ళారు అని అన్నారు. బిహార్ లో లాలు ప్రసాద్ యాదవ్ జైలుకు వెళ్లలేదా? కేసీఆర్, హరీష్, ఈటెల కమిషన్ ముందు హాజరు కావాలన్నారు. నోటీసులు అందకపోవడం మనం ఏమైనా అమెరికాలో ఉన్నామా? విద్యుత్ కమిషన్ విషయంలో కెసిఆర్ తప్పు చేశారు. ఇప్పుడైనా కాళేశ్వరం కమిషన్ కు సహకరించాలని మల్లు రవి సూచించారు.

## నిర్లక్ష్యమే కారణమే..?

- **గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంపై అధికార యంత్రాంగం సీరియస్ స్పందన**
- **నాగ్‌పూర్ ఫోరెన్సిక్ ఇంజనీరింగ్ బృందం ప్రమాద స్థలాన్ని పరిశీలన**
- **నీలేష్ అఖండ నేతృత్వంలోని బృందం టెక్నికల్ విశ్లేషణలో నిమగ్నం**
- **చార్మినార్ పోలీసులు దర్యాప్తు వేగవంతం**
- **ONGC, ఫైర్, GHMC, విద్యుత్, ఫోరెన్సిక్, గ్యాస్ సంస్థలకు లేఖలు పంపిన చార్మినార్ పోలీసులు**

**హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):**

హైదరాబాద్‌లోని చార్మినార్ సమీపంలో చోటుచేసుకున్న గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదం పట్ల అధికార యంత్రాంగం సీరియస్‌గా స్పందిస్తోంది. భారీగా ప్రాణనష్టం చోటుచేసుకున్న ఈ ప్రమాదంపై దర్యాప్తు వేగవంతం చేశారు. ఇప్పటికే అనేక శాఖలు తమవంతుగా ఆధారాలను సేకరించడం ప్రారంభించాయి. ప్రస్తుతం ప్రమాద స్థలాన్ని నాగ్‌పూర్‌కు చెందిన ఫోరెన్సిక్ ఇంజనీరింగ్ బృందం పరిశీలిస్తోంది. నీలేష్ అఖండ నేతృత్వంలోని ఈ బృందం టెక్నికల్ విశ్లేషణల ద్వారా ప్రమాదానికి కారణాలపై దృష్టిసారించింది. ఈ బృందం నివేదిక కీలకంగా మారనుంది.

అంతేగాక, చార్మినార్ పోలీసులు కూడా దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ ఘటనపై వారు ఇప్పటికే పలు శాఖలకు అధికారికంగా లేఖలు పంపారు. వాటిలో ONGC, ఫైర్ డిపార్ట్‌మెంట్, GHMC, విద్యుత్ శాఖ, ఫోరెన్సిక్ విభాగంతో పాటు పలు గ్యాస్ కంపెనీలు ఉన్నాయి. వీరందరూ తమ పరిశీలనలు పూర్తి చేసి నివేదికలను పోలీసులకు అందించనున్నారు. చివరిగా, ఈ ప్రమాదంలో భవనం నష్టాన్ని పరిశీలించిన GHMCకు కూడా పోలీసులు లేఖ రాసినట్టు సమాచారం. భవనాన్ని కూల్చివేయాల్సిన అవసరంపై ఆ విభాగం అభిప్రాయాన్ని ఇవ్వాల్సి ఉంది. అన్ని శాఖల నివేదికలు అందిన తర్వాతే చార్మినార్ పోలీసులు తుది నివేదికను విచారణ కమిటీకి సమర్పించనున్నారు.




## నోరు అదుపులో పెట్టుకో.. కేటీఆర్ పై ఐలయ్య ఫైర్..!

- **కేటీఆర్ అధికారం పోయిన తర్వాత పిచ్చెక్కినట్లు ప్రవర్తిస్తున్నాడు**
- **సీఎం రేవంత్ రెడ్డి గురించి అవాక్కులు, చావాక్కులు మాట్లాడటం తగదు**
- **కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలి**
- **కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలి "కులేశ్వరం"గా మారింది**
- **బీఆర్ఎస్ పార్టీకి స్కాంల చరిత్ర ఉంది**
- **కేటీఆర్ నోరు జారితే, నోటిని యాసిడ్‌తో కడుగుతాం.**

**హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):**

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ అధికారం కోల్పోయిన తర్వాత పిచ్చెక్కినట్లుగా ప్రవర్తిస్తున్నాడని ఆయన ధ్వజమెత్తారు. నల్గొండ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి గురించి అవాక్కులు, చావాక్కులు మాట్లాడటం తగదన్నారు. అంతే కాకుండా అయన మాట్లాడుతూ.. కేటీఆర్ తన నోరును అదుపులో పెట్టుకోవాలని ఘాటు వ్యాఖ్యలు చేసారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నల్గొండ ఉమ్మడి జిల్లా మంత్రులు అహర్నిశలు కష్టపడుతూ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తాగు, సాగు నీటి ప్రాజెక్టుల పరంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ముందుండి వాటిని నడిపిస్తున్నారు. మరోవైపు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఢిల్లీ నుంచి నిధులు తీసుకొచ్చి జిల్లాలో రోడ్లు నిర్మిస్తున్నారని తెలిపారు.

ఇక కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలి కులేశ్వరం గా మారిందని ఎద్దేవా చేసారు. ఈసారి కాళేశ్వరం లేకపోయినా రికార్డు స్థాయిలో పంట పండింది. ఇది మీ కళ్ళకి కనిపించడం లేదా? నల్గొండ జిల్లా మా హయాంలో అన్నం పెట్టే జిల్లాగా మారింది. కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులను సీఎం రేవంత్ రెడ్డి సరిదిద్దుతున్నారని అన్నారు. స్కాంల చరిత్ర ఆ పార్టీదే అని బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేసారు. ఇక వేయి ఎలుకలు తినిన పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్టుగా కేసీఆర్ ప్రవర్తిస్తున్నాడని.. కేటీఆర్ మా సీఎంపై నోరు జారితే, నోటిని యాసిడ్‌తో కడుగుతాం.. జాగ్రత్తగా ఉండాలని బీర్ల ఐలయ్య హెచ్చరించారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక చిల్లర విమర్శలు చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.




## పాలన చేతగాక కమిషన్లు, నోటీసుల పేరుతో కుట్రలు..

- **కేసీఆర్‌కు నోటీసులపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు**
- **దిక్కుతోచని పరిస్థితుల్లోనే కేసీఆర్‌కు నోటీసులు**
- **ప్రజాపాలన కాస్త కమీషన్ల పాలనగా మారిందన్నారు**

**హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):**

కేసీఆర్‌కు నోటీసులపై కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ బీజేపీలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సమస్యలను గాలికి వదిలి నోటీస్ లు ఇస్తున్నారని రేవంత్ సర్కార్ పై ఫైర్ అయ్యారు. దిక్కుతోచని పరిస్థితుల్లోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని అన్నారు. ప్రజాపాలన కాస్త కమీషన్ల పాలనగా మారిందన్నారు. చట్టాల మీద విశ్వాసం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్ని నోటీసులిచ్చినా హామీల అమలుపై ప్రభుత్వాన్ని వదలమని అన్నారు. ఇదంతా కాంగ్రెస్, బీజేపీ కలిసి ఆడుతున్న నాటకమని కేటీఆర్ మండిపడ్డారు.

గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు నాటకాలు ఆడుతోంది.. కమిషన్‌లు తప్ప ప్రభుత్వానికి మరో దారి కనిపించట్లేదు.. పాలన కనిపించడం లేదు.. డైరెక్ట్‌గా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే “కమిషన్‌లు లేనిదే పనులు జరుగడంలేదు” అని స్వయంగా సాక్ష్యంగా చెబుతున్నారు.. ఈ రాష్ట్రంలో కమిషన్‌ల పాలన నడుస్తోంది – ప్రజల పాలన కాదు.. సీఎం రేవంత్ రెడ్డిని అడుగుతున్నా.. SLBC టన్నెల్ కూలింది, 8 మంది ప్రాణాలు కోల్పోయారు.. అక్కడ సహాయక చర్యలు చేపట్టే తెలివి కూడా లేకపోయింది.. మీ కమిషన్‌ల అరాటంతో మృతదేహాలను వెలికితీయడానికి సైతం సాహసం చేయలేకపోయారు..

అక్కడ ఏం జరిగిందో ఇప్పటికీ చెప్పలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది.. నల్గొండలో సుంకిశాల ప్రాజెక్ట్ కూలింది, ఇప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయి, ప్రజల సమస్యలపై కాకుండా పచ్చినాటకంపై దృష్టి... కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొడుతున్నారు.. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయి.. నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు.. మీరు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది.. తులం బంగారం ఏమైంది? 4 వేల రూపాయల పింఛన్లు ఏమయ్యాయి?.. మీరు ఎంత నోటీసులు ఇచ్చినా అవి దూది పింజల్లా ఎగిరిపోతాయి.. మీవి అన్ని చిల్లర ప్రయత్నాలు మాత్రమే.. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించనున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు.

## ప్రధాని మోడీ చేతుల మీదుగా 'అమృత్ భారత్ స్టేషన్ల' ప్రారంభోత్సవం..!

- **బేగంపేట రైల్వేస్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి**
- **భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద లక్ష కోట్ల వ్యయంతో 1300కు పైగా రైల్వేస్టేషన్ల పునరాభివృద్ధి**
- **రాబోయే 30-40 ఏళ్లపాటు ప్రయాణికుల అవసరాలను తీర్చేలా అభివృద్ధి**
- **ప్రయాణికులకు అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో అత్యాధునిక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా సాగుతున్న అభివృద్ధి పనులు**
- **తెలంగాణ రాష్ట్రంలోని 40 రైల్వేస్టేషన్లలో దాదాపు రూ. 2,750 కోట్లతో సాగుతున్న పునరాభివృద్ధి పనులు**
- **తెలంగాణ రాష్ట్రంలోని బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్ల ప్రారంభం**
- **పూర్తిగా మహిళా ఉద్యోగులతో నడవనున్న బేగంపేట రైల్వేస్టేషన్.**



**హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):**

నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత దేశం అనేక రంగాలలో వేగవంతమైన అభివృద్ధితో ముందుకు సాగుతోంది. గతానికి భిన్నంగా అంతర్జాతీయ స్థాయిలో దేశాన్ని అగ్రభాగాన నిలబెట్టడమే లక్ష్యంగా ఆయా రంగాలలో ప్రపంచంతో పోటీ పడుతూ సాగుతున్న అభివృద్ధి, అందుకు జరుగుతున్న కృషి దేశాన్ని వికసిత భారత్ వైపు నడిపిస్తోంది. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన రైల్వే వ్యవస్థలో.. ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ దూరదృష్టి కారణంగా.. గత 11 ఏళ్లలో చోటు చేసుకున్న అభివృద్ధి, భవిష్యత్ అవసరాలు లక్ష్యంగా సాగుతున్న అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి.

తెలంగాణలో ప్రస్తుతం రూ.42,219 కోట్ల విలువైన రైల్వే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది రైల్వే బడ్జెట్‌లోనూ రూ.5,337 కోట్లు తెలంగాణకు కేటాయించారు. ఇది 201415 నాటి తెలంగాణకు కేటాయించిన రైల్వే బడ్జెట్ తో పోలిస్తే 20 రెట్లు ఎక్కువ. రైల్వేలలో జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలలో ఒకటి రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూ. 1 లక్ష కోట్ల అంచనా వ్యయంతో దేశవ్యాప్తంగా 1300కు పైగా రైల్వే స్టేషన్లలో పునరాభివృద్ధి కార్యక్రమాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు, 2023లో ప్రారంభించారు. రాబోయే 30 నుంచి 40 ఏళ్ల వరకు ప్రయాణికుల అవసరాలను తీర్చేలా ఆయా రైల్వే స్టేషన్లను సిద్ధం చేయనున్నారు. ఇందులో తెలంగాణలోనూ 40 రైల్వే స్టేషన్లలో దాదాపు రూ.2,750 కోట్లతో పునరాభివృద్ధి కార్యక్రమాలు చాలా వేగంగా సాగుతున్నాయి.

అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా సాగుతున్న ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసుకున్న 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం (22 మే, 2025) వర్చువల్ గా ప్రారంభించనున్నారు. ఇందులో తెలంగాణ రాష్ట్రంలోని బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వే స్టేషన్లు కూడా ఉన్నాయి. ఇందులో బేగంపేట రైల్వే స్టేషన్ పూర్తిగా మహిళా ఉద్యోగులతో నడవనుండటం విశేషం. బేగంపేట రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పాల్గొననున్నారు.

పునరాభివృద్ధి పనులు జరుగుతున్న అన్ని రైల్వే స్టేషన్లలో ఆయా ప్రాంతాల్లోని సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ముఖద్వారం, స్టేషన్ ప్రధాన భవనాల నిర్మాణం సాగుతోంది. అంతేకాకుండా స్టేషన్ లోపల ప్రయాణికులకు అనువుగా ఫుట్ పాత్‌లు, విశాలమైన ఓవర్ బ్రిడ్జిలు, లిఫ్ట్ లు, ఎస్కలేటర్లు, వెయిటింగ్ హాల్స్, బుకింగ్ ఆఫీస్, టాయిలెట్ల నిర్మాణం, సైనేజ్ బోర్డుల ఏర్పాటు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి.

## దివాలా అయ్యింది తెలంగాణ ఆర్థిక వ్యవస్థ కాదు.. రేవంత్ రెడ్డి ఆలోచనలు..

**హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్రం ఆర్థిక రంగంలో అసాధారణ విజయం సాధించిందని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. 2015లో తలసరి జీఎస్‌వీఏ (పర్ క్యాపిటా గ్రాస్ స్టేట్ వాల్యూ యాడెడ్)లో 9వ స్థానంలో ఉన్న తెలంగాణ, 2024 నాటికి దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ఐసీఆర్‌ఏ 'స్టేట్ ఎకనామిక్ ట్రెండ్స్ – మే 2025' నివేదిక వెల్లడించిందని తెలిపారు. తలసరి ఆదాయం ₹1.25 లక్షల నుంచి ₹3.5 లక్షలకు రెట్టింపు కాగా, 6.8% సీఏజీఆర్‌తో ఈ పురోగతి సాధ్యమైందని అన్నారు.

ఈ విజయం వెనుక కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులు, వ్యవసాయ విధానాలు, బలమైన పారిశ్రామిక వృద్ధి ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది సమర్థవంతమైన పాలన, ధీటైన ఆర్థిక వ్యూహాలతో తెలంగాణను దేశంలో అభివృద్ధి చిహ్నంగా నిలిపిన సాక్ష్యమని అన్నారు.. అయినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని “దివాలా” రాష్ట్రంగా చిత్రీకరిస్తూ వస్తున్నారని మండిపడ్డారు. వాస్తవంగా దివాలా అయింది ఆర్థిక వ్యవస్థ కాదు, ఆయన ఆలోచనలే అని సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ఈ నిరూపిత విజయాలను విస్మరించి, బీఆర్ఎస్ వేసిన బలమైన పునాదిని కొనసాగించకపోవడం అంటే ప్రజలను తప్పుదారి పట్టించడమే కాదు, తెలంగాణ ప్రగతిని అవమానించడమే అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలన సాధించిన ఈ ఆర్థిక విజయం దేశానికి స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.



## గ్రామ పంచాయతీల అభివృద్ధి.. ఒకే రోజున రూ.153 కోట్ల బిల్లుల చెల్లింపులు..!

**హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):**

గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధుల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఒక్క రోజులోనే రూ.153 కోట్లు విడుదల చేస్తూ 9990 పెండింగ్ బిల్లులను క్లియర్ చేసింది. ముఖ్యంగా రూ.10 లక్షల లోపు బిల్లులను ఈ విడతలో చెల్లించడం గమనార్హం. 2024 ఆగస్టు వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లులకు ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం, గత ప్రభుత్వం మిగిల్చిన భారీ మొత్తంలో పెండింగ్ బిల్లుల క్లియరెన్స్‌కు నడుం బిగించింది. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల కోసం గ్రామ పంచాయతీలకు భారీగా నిధులు విడుదల కావడం, అభివృద్ధికి అద్దం పడుతోంది.

ఇకపోతే, ప్రత్యేక అభివృద్ధి నిధి (SDF) కింద చేపట్టిన వివిధ పనుల కోసం రూ.85 కోట్లు విడుదల చేయడం జరిగింది. ఇది గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతం ఇవ్వనుంది. గురువారం ఉదయం 11 గంటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం జరగనుంది.




ఈ సమావేశంలో “రాజీవ్ యువ వికాసం” కార్యక్రమంపై చర్చ జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు సెక్రటేరియట్‌లో MIM ఎమ్మెల్యేలతో మరో ప్రత్యేక సమావేశం జరగనుంది. ఇందులో ఓల్డ్ సిటీ సమస్యల పరిష్కారంపై చర్చించనున్నారు. ఈ చర్యలన్నీ గ్రామీణాభివృద్ధి, యువత సంక్షేమం, పట్టణ సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయి.

## డ్రగ్ కంట్రోల్ అధికారుల ఆకస్మిక దాడులు..

**హైదరాబాద్ మే 15(సిద్దిపేట పవర్):**

తెలంగాణలో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. రంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాల్లో మెడికల్ షాపులు, ఆర్ఎంపి క్లినికులపై తనిఖీలు చేపట్టారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగుడా రావిరాలలో శ్రీ బాలాజీ క్లినిక్ లో తనిఖీలు చేశారు. గుండ్లపల్లి నరసింహ క్లినిక్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. స్టెరైడ్స్ తో పాటు 37రకాల ఇతర మెడిసిన్ సీజ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ గ్రామంలో మహమ్మద్ మసూద్ అనే వ్యక్తి ఆర్ఎంపి క్లినిక్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు.

39 రకాల యాంటీ బయోటిక్స్, స్టెరైడ్స్ ఇతర మెడిసిన్ తో పాటు 17రకాల శాంపిల్స్ సీజ్ చేశారు అధికారులు. మసూద్ క్లినిక్ కి వస్తున్న రోగులకు ఫీషియన్ శాంపిల్స్ ఇస్తున్నట్లు గుర్తించారు. ఫీషియన్ శాంపిల్స్ మార్కెట్లో అమ్మవద్దని డీసీఏ సూచించింది. 50వేల రూపాయల మెడిసిన్ ని డ్రగ్ కంట్రోల్ అధికారులు సీజ్ చేశారు. డ్రగ్ లైసెన్స్ లేకుండా మెడిసిన్ అమ్మడం చట్టరీత్యా నేరమని కఠిన చర్యలు తప్పవని డీసీఏ హెచ్చరించింది.



# ప్రజల దృష్టి మార్చడానికే నోటీసులు



**చేర్యాల, మే 21(సిద్దిపేట పవర్)**

ప్రజా పాలన చేయడం రాదు కానీ, ప్రజల తరపున పని చేసి, ప్రశ్నిస్తున్న వారికి నోటీసులు పంపడం ఈ ప్రభుత్వానికి అలవాటు గా మారింది అని BRSV రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.గదరాజు చందు తెలిపారు..ఈ సందర్భంగా చందు చేర్యాల లో మాట్లాడుతూ పరిపాలన లో రాష్టానికి వన్నె తెచ్చిన కేసీఆర్ కి అలాగే అప్పటి మంత్రి హరీష్ రావు కి నోటీసులు పంపడం అర్థం లేని చర్య అని తెలిపారు.. ఆరు గ్యారంటీ ల అమలుపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు అని వారి దృష్టిని మరల్చడానికే నోటీసుల పేరుతో కాలయాపన చేస్తున్నారని తెలియజేశారు...మీరు ఎన్ని చేసిన ప్రభుత్వాన్ని పని చేసే వరకు మా బి.ఆర్.ఎస్ పార్టీ, కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రశ్నిస్తూనే ఉంటుంది అని డా.గదరాజు చందు హెచ్చరించారు..

# అధికారుల నిర్లక్ష్యం వల్ల వడ్ల కొనుగోలు ఆలస్యం

**మద్దూరు, మే 21(సిద్దిపేట పవర్)**

బుధవారం రోజున మద్దూరు మండల కేంద్రంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న CPM పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి వరి చేనులకు నీరు అందక కరెంటు సరిగా ఉండక అనేక ఇబ్బందులు ఎదుర్కొని పండించిన పంటలను కోసి వడ్ల కొనుగోలు కేంద్రాలలో పోసి నెలలు గడుస్తున్న ఐకెపి ,కోఆపరేటివ్ సొసైటీ లతోపాటు సంబంధిత అధికారుల అలసత్వం వలన వడ్లు సెంటర్లలోని నిలిచిపోయాయని మరోపక్క ఈదురు గాలులు ఉరుములతో కూడిన వర్షాల వలన కల్లాల్లో ధాన్యం తడిసి ముద్దయితుందని దీనితో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని జూన్ వచ్చినప్పటికీ కూడా వడ్ల కొనుగోలు పూర్తి కాక పోవడం అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి మండల కార్యదర్శి ఎండి షఫీ మండల కమిటీ సభ్యులు కొండూరు ఎల్ల స్వామి, అల్ల రమేష్, నారదాసు కనకయ్య ,వేల్పుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడింది

**శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు తీసుకున్న సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ**

**సిద్ది పేట పవర్ ప్రతినిధి:** సిద్దిపేట పట్టణం లో సిద్ది పేట నియోజకవర్గ ఇంచార్జి ఇంచార్జి పూజల హరికృష్ణ, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ స్వర్ణోత్సవాల లో ముఖ్య అతిథి గా పాల్గొని స్వామి వారి సేవలో పాల్గొని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు తీసుకొన్నారు, ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడు తూ శ్రీ వెంకటేశ్వర్లు ఆలయ అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని శ్రీ వెంకటేశ్వర ఆలయం నకు ధ్యాన మందిరానికి 25లక్షలు అన్న దాన సత్రానికి 35లక్షలు రూపాయలు ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ కొండా సురేఖ కృషి తో మంజూరు చేపియడం జరిగిందని ఈ ఉత్సవాలకు శ్రీ శ్రీ శ్రీ త్రిందండి చిన్న జీయర్ స్వామి హాజరై భక్తుల కు అనుగ్రహ ప్రవచనాలు ఇవ్వడం సంతోష కరమణి వారం రోజులపాటి ఈ ఉత్సవాలు జరగటం సంతోష కరమణి తెలిపారు, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంప మహేందర్ రావు, కాలీముద్దీన్, బొమ్మల యాదగిరి టీపీసీసీ యూత్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, కొత్త మహిపాల్ రెడ్డి, మహేందర్, ఆలయ పాలక కమిటీ సభ్యులు. పూజల బాలకృష్ణ పాణ్యల మనోహర్ రెడ్డి, సంతోషి,దాస శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, చెంది శ్రీనివాస్ ముదిరాజ్ ,ఉప్పెరెట్ల సంతోష,వాహబ్, అజమాత్,ప్రవీను తదితరులు పాల్గొన్నారు.



# జహీరాబాద్ లో జరిగే బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ ను విజయవంతం చేద్దాం

**సిద్దిపేట 21 మే:** ఈ నెల 23న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ లో జరిగే విశ్వ గురువు మహాత్మా బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్దిపేట బలిజ సంగము గౌరవ అధ్యక్షుడు నరుకుల శివప్ప కోరారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశం లో జిల్లా అధ్యక్షుడు భద్రప్ప తో కలిసి శివప్ప మాట్లాడారు. జహీరాబాద్ లో నిర్వహించే బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా తరుపున పెద్ద ఎత్తున వీరశైవ లింగ బలిజ సభ్యులు, ప్రజలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పెన గౌరిశంకర్, ఆకుల ప్రశాంత్, గుందే శివకుమార్, మల్లేశం, ఆంజనేయులు, శ్రీనివాస్, రాజశేఖర్, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తాం

- పొన్నాల వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు
- సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

**సిద్ది పేట;** దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సూచించిన ఆశలను కొనసాగిస్తామని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ సిద్ది పేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పొన్నాల వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రయోజనాల కోసం ఎన్నో ఆర్థిక సంస్కరణ తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీకి దక్కుతుందని అన్నారు. దేశాన్ని రాజీవ్ గాంధీ హయాంలో ఆర్థికంగా ఎంతో ముందుకు తీసుకువెళ్తే బిజెపి ప్రభుత్వం దేశాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపించారు. ఆదాని అంబానీలకు దోచిపెడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. గాంధీ కుటుంబం అంతా దేశానికోసం ప్రాణాలు అర్పించిన త్యాగధనుల కుటుంబమని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బిజెపి ప్రభుత్వం చేసిన అవినీతిని బట్టబయలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు మంచి పాలనను అందిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి గంప మహేందర్ రావు బొమ్మల యాదగిరి గ్యదరి మధు కలీముద్దీన్ పూజల గోపి మార్క సతీష్ గౌడ్ దాస్ అంజయ్య వహాబ్ మెరుగు రాజు చండి శ్రీనివాస్. కవిత మార్క పద్మ రజిని సన సాయి ప్రతాప్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు



# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

- అన్నదాతలకు అవగాహన సదస్సు
- మండల వ్యవసాయ అధికారి యూ. వసంత రావు



**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :** ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని పరిశోధన ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు నేరుగా రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించడానికి వ్యవసాయ శాఖ సంయుక్త సహకారంతో ఈ నెల 5వ తేదీ నుండి జూన్ నెల 13వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి యు . వసంతరావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ వానాకాలం ప్రారంభంలోనే రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించి వివిధ అంశాలపై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలోని రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలను అవగాహన పరచడంతో పాటు అధిక దిగుబడులను ఇచ్చేటువంటి నూతన వంగడాలు రకాల పై శిక్షణతో పాటుగా ముఖ్యంగా యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన పంటల మార్పిడి చెట్ల పెంపకం పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించడంలో భాగంగా ఈ నెల 22 వ తేదీన అలీ రాజపేట గ్రామ పంచాయతీ కార్యాలయం నందు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి జగదేవపూర్ పరిధిలోగల రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని వ్యవసాయ సాంకేతిక అంశాలపై విస్తృత అవగాహన పెంచుకోవాలని రైతులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం అలీరాజపేట గ్రామం విచ్చేసి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని కావున రైతులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని కోరారు.

# తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి సమావేశం..

**సిద్దిపేట పవర్ హుస్నాబాద్ ప్రతినిధిమే:21** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచడం లేదు.దివ్యాంగులు అంటే ప్రభుత్వానికి చిన్న చూపు ధోరణితో వ్యవహరిస్తుంది. ఈ సందర్భంగా దివ్యాంగుల సమస్యలు, డిమాండ్లు. 2016 చట్టం ప్రకారం దివ్యాంగులకు న్యాయం జరగడం లేదు. ప్రతి సంక్షేమ పథకాలలో 5% అమలు తప్పకుండా అమలు పర్చాలి. దివ్యాంగులు ఏమి చేయలేరనే నిర్లక్ష్యం తగదు. అవసరమనుకుంటే ఎలాంటి పోరాటాలకైన సిద్ధమేనని, తర్వాత ఏర్పడే పరిణామాలకు ప్రభుత్వాలే బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నాం.1) 6000 పెన్షన్ పెంపు. 2)సదరం సర్టిఫికెట్స్ పొందిన దివ్యాంగులకు సంవత్సరాలు గడిచిన నేటికి పెన్షన్ అందలేదు. 3)దివ్యాంగులు ప్రజావాణి లో వారి వారి సమస్యల పరిష్కారం గురించి ఇచ్చిన వినతిపత్రమునకు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలి. 4) నియోజకవర్గం లో దివ్యాంగులకు ప్రత్యేకంగా కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలి.5) RTC లో దివ్యాంగులకు పూర్తిగా ఉచిత ప్రయాణం కలిగించాలి.6) ప్రతి సదరం క్యాంపులో 20 మందికి పరిమితం కాకుండా 50 మందిని పరీక్షించాలి. 7)దాదాపుగా గత 20 సంవత్సరాలనుండి బ్యాక్ లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయలేదు కావున ప్రస్తుతం దానికనుగుణంగా వయోపరిమితిని పెంచి ఉద్యోగ అవకాశం కల్పించాలి.8)ప్రతి దివ్యాంగుల కుటుంబానికి అంత్యోదయ కార్డు లు ఇవ్వాలి. 9)గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు ఇచ్చి 200 రోజులు పనిదినాలు కల్పించాలి.10) కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం రాజకీయ రిజర్వేషన్లో 5% కేటాయించాలి.11) స్థానిక MLA గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారికి సమస్యల పరిష్కారం గురించి రెండు సార్లు వినతిపత్రం ఇచ్చిన ఇంతవరకు చర్యలు తీసుకోవడానికి కనీసం స్పందించక పోవడం విచారకరం.ప్రభుత్వాలు మారిన దివ్యాంగుల జీవితాలు మారడం లేదు. మార్చడానికి కూడా ప్రత్యేక చొరవ తీసుకోవడం లేదు. ఓట్లు వరకే దివ్యాంగులు పరిమితం కానీ వారి బ్రతుకులు మారడానికి కాదన్నట్లు ఉంది. *ఇట్టి కార్యక్రమంలో టీజీడీజేఏసీ గౌరవ అధ్యక్షులు దండు శంకర్, అధ్యక్షులు చిట్టెల సంపత్, గౌరవ సలహా దారులు బొంగోని శ్రీశైలం, వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరి దుర్గయ్య ,మహిళా విభాగం అధ్యక్షురాలు లవుడ్య సరిత, ప్రధాన కార్యదర్శి పిల్లి అంజయ్య, క్రమశిక్షణ విభాగం అధ్యక్షులు అరగొండ మల్లేశం,కరీంనగర్ జాక్ కన్వీనర్ కంది నాగరాజు, సోషల్ మీడియా జిల్లా నాయకులు చిట్యాల శ్రీకాంత్, పిడిశెట్టి నారాయణ, కార్యవర్గ సభ్యులు ముక్కపల్లి కనకరాజు, కొమ్మరాజుల మల్లేశం లు పాల్గొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం టీజీడీజేఏసీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా మేడబోయిన వెంకటేష్, ఉపాధ్యక్షులు నీరటి కనకయ్య, ప్రధాన కార్యదర్శి కాయిత నవీన్ రెడ్డి, సహాయ కార్యదర్శి గా తాడెం లింగం, కోశాధికారి దుంబాల వేణుగోపాల్, సభ్యులు: అప్పిస రాజయ్య, పూల రాజులను ఎన్నుకోవడం జరిగింది.



# పేదింటి నవ వధువుకు పుస్తెమట్టెలు అందజేత

**మార్కుక్ మండల బీ ఆర్ యస్ బీ సి సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్**

**సిద్ది పేట పవర్** గజ్వేల్ నియోజకవర్గం :గజ్వేల్ నియోజకవర్గం మార్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన మేకల రజిత రమేష్ కూతురు వైశాలి వివాహానికి పుస్తెమట్టెలు మేకల కనకయ్య ముదిరాజ్ అందజేశారు.వారి తోపాటు గా టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్ యాదవ్ యూత్ ప్రెసిడెంట్ బోయిని మురళి కృష్ణ సిహెచ్ నరసింహులు యు యాదగిరి బోయిని గండయ్య ప్రభాకర్ రాజు స్వామి కొట్టాల మహేష్ తదితరులు ఉన్నారు.



# మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీకి ఘన నివాళి

**గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**

సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :భారత మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుదవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి అని యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ అని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్ సుఖేందర్ రెడ్డి ఉడెం శ్రీనివాస్ రెడ్డి భద్రయ్య నక్క రేగొండ గుంటుకు శ్రీనివాస్ శివులు అజ్గర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# సిద్ది పేట కు చెందిన ప్రముఖ చిత్రకారుడు, సామాజిక ఉద్యమకారుడు ఎస్. పెంటయ్య కన్నుమూత.

- భౌతిక కాయం సిద్దిపేట మెడికల్ కళాశాలకు అప్పగింత.
- పెంటయ్య మరణం పట్ల సంతాపం ప్రకటించిన మంజీరా రచయితల సంఘం



**సిద్ది పేట, మే. 21** సిద్ది పేట కు చెందిన చిత్రకారుడు,నటుడు, సాహిత్యకారుడు, సామాజికవేత్త, కాకతీయ యూనివర్సిటీ దూరవిద్యా కేంద్ర లెక్చరర్, ఎస్. పెంటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న పెంటయ్య గారు తుది శ్వాస విడిచారు. సిద్ది పేట సువర్ణ వీధికి చెందిన పెంటయ్య విద్యార్థి దశ నుండే సామాజిక ఉద్యమాల పట్ల ఆకర్షితుడై విద్యార్థి సంఘాల్లో పనిచేశాడు. PDSU విద్యార్థి సంఘం నాయకునిగా సిద్ది పేట ప్రాంతాల్లో ఆయన పనిచేశాడు. సిద్ది పేటలో తన మిత్రులు అలాజ్ పూర్ కిషన్ ,నరసయ్య, ఉమాపతి రామేశ్వర శర్మ, రామన్న, రామగిరి శివకుమార శర్మ, తదితరులతో కలిసి నవ్య కళానికేతన్ అనే ఒక సాంస్కృతిక సంస్థను సిద్ది పేటలో నెలకొల్పారు. ఆ సంస్థ ద్వారా సామాజిక చైతన్యాన్ని కలిగించే పలు నాటకాలను, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించాడు. మంజీరా రచయితల సంఘం మిత్రులతో కలిసి గార్ధ భాండం అనే నాటకలో నటుడిగా పాత్ర నిర్వహించారు. గాయకుడిగా కూడా ఆయన గుర్తింపు పొందాడు. ముఖ్యంగా చిత్రకారుడు చిత్రకారుడిగా కూడా పెంటయ్య ప్రసిద్ధి పొందారు. ఆధునిక భావాలతో చిత్రాలను గీశారు. ప్రవీణ్ ఆర్ట్ గా సిద్దిపేటలో కొంతకాలం కమర్షియల్ ఆర్టిస్టుగా పనిచేసిన ఆయన తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు పొందారు.శారద కథలు అనే అంశం మీద పరిశోధనాత్మక గ్రంథాన్ని రాసి సాహిత్య ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును పొందారు. అభ్యుదయ భావాలతో సామాజిక మార్పు కోసం జరిగిన అనేక పోరాటాలతో ఆయన కలిసి నడిచారు. ఉద్యమాలకు వెన్నుదన్నుగా ఉన్నారు. వరంగల్ కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రంలో లెక్చరర్ గా బాధ్యతలు చేపట్టి ఎంతో మంది విద్యార్థులకు ప్రేరణయ్యాడు. సమాజం పై తనదైన ముద్ర వేసిన ఎస్. పెంటయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్నారు.ఈ నేపథ్యంలో ఆయన స్వగృహంలో ఆయన కన్నుమూశారు.ఆయన గతంలో కోరిన మేరకు మృతదేహాన్ని సిద్ది పేట మెడికల్ కళాశాలకు ఆయన కుటుంబ సభ్యులు అప్పగించారు. ఎస్. పెంటయ్య ఎస్ పెంటయ్య మరణం పట్ల మంజీరా రచయితల సంఘం తీవ్ర సంతాపాన్ని ప్రకటించింది. ఆయన సమాజం కోసం చేసిన సేవల్ని కొనియాడింది.. పెంటయ్య మరణం సామాజిక ఆలోచనా పరులకు తీరని లోటని మరసం వ్యవస్థాపకులు ప్రముఖ కవి, రచయిత తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిధ్ధారెడ్డి, రచయిత సామాజిక ఉద్యమ కారుడు దారం మల్లారెడ్డి, ప్రముఖ గాయకుడు కవి,ఉద్యోగ సంఘాల నేత దేవి ప్రసాద్, జర్నలిస్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ కే.అంజయ్య మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కే. రంగాచారి, ప్రధాన కార్యదర్శి సిద్దెంకి యాదగిరి,కవి, రచయిత కందుకూరి శ్రీరాములు, కవి రచయిత అలాజ్ పూర్ కిషన్,అలాజ్ పూర్ శ్రీనివాస్ నందిని భగవాన్ రెడ్డి, తోట అశోక్, పప్పుల రాజిరెడ్డి, పొన్నాల బాలయ్య,తైదల అంజయ్య, బోరెడ్డి మధుసూదన్ రెడ్డి తదితరులు పెంటయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు.



# కొమురవెల్లిలో డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం

**సిద్దిపేట మే 21:**

ఎస్సై కొమరవెల్లి తన సిబ్బందితో కలిసి డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం కొమురవెల్లి ఆటో స్టాండ్ వద్ద నిర్వహించడం జరిగింది . ఇందులో భాగంగా గంజాయికి వ్యతిరేకంగా అందరూ కృషి చేయాలని, కొమురవెల్లి మండలం మరియు సిద్దిపేట జిల్లాను గంజాయి మరియు డ్రగ్స్ రహిత మండలం మరియు జిల్లాగా మార్చడానికి కృషి చేయాలని కోరడం జరిగింది. ఎవరైనా గంజాయి కొనేవారు, అమ్మేవారు, తాగే వారు ఉన్న సమాచారం అందిస్తే వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుం దని తెలపడం జరిగింది. దీనికి ప్రజల తోడ్పాటు సహకారం అవసరమని తెలియజేయడం జరిగింది.





# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలి

- 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం
- ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం
- విద్యా వైద్యం రోడ్లు ఉపాధి అవకాశాలుకు ప్రాధాన్యత ఇస్తున్నాం
- గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను తీసుకెళ్లాలి
- రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట బ్యూరో:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అక్కన్నపేట , కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణసన్నాహక సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు.అక్కన్న పేట మండలానికి మండల పరిషత్ కార్యాలయం వచ్చింది.. కస్తూర్బా పాఠశాల వచ్చిందని భూ పంచాయతీ పరిష్కారం అయిందని చెప్పారు హుస్నాబాద్ నుండి వయా అక్కన్నపేట జనగామ హైవే కి ఫోర్ వే రోడ్డు వేయాలని గడ్కరీ కి లేఖ రాస వారు స్పందించారని అన్నారు తప్పకుండా నాలుగు లైన్ల రోడ్డు తీసుకొస్తా అన్నారు హుస్నాబా ద్ నుండి రాజీవ్ రహదారి వరకు విస్తరణ ఫేజ్ 2 వచ్చింది ఫేజ్ వన్ కూడా వస్తదని చెప్పారు. దీనివల్ల హుస్నాబాద్ అభివృద్ధి చెందుతుందని చెప్పారు . శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ హుస్నాబాద్ తీసుకొచ్చాం అన్నారు 10 సంవత్స రాల బిఆర్ఎస్ కాలంలో 1240 ఇల్లు సాంక్షన్ ఇచ్చి 443 మాత్రమే లబ్ధిదారులకు ఇచ్చారు అన్నారు .ఇందులో ముఖ్యమంత్రి గారు దత్తత తీసుకున్న ముల్కనూరు గ్రామానికి సంబంధించినవే 240 ఇల్లు అని తెలిపారు మేము మొదటి దశలోనే 3500 ఇల్లు ఇస్తున్నాం అన్నారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వనాథ్ ప్రజాపాలన ప్రభుత్వం చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు. ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో ఎలా ప్రచారం చేసామో.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలంగా పని చేయాలి అన్నారు నేను మీ ముందు మంత్రిగా మాట్లాడడం లేదు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా మాట్లాడుతున్నా అన్నారు గ్రామాల్లో ఐక్యంగా ఉండండి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళండని ఆయన అన్నారు ఉపాధి హామీ ద్వారా జరుగుతున్న పనులు రోడ్ల పనులు ప్రజలకు వివరించండని అన్నారు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, సన్న బియ్యం పంపిణీ, సన్న వడ్ల కు 500 బోనస్, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేస్తున్నామన్నారు. వీటిని గ్రామ గ్రామాన ఇంటింటికి వివరించండని అన్నారు ప్రజా పాలన ప్రభుత్వంలో 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసాం అన్నారు గ్రామాల్లో ఉన్న మీరు గట్టిగా పని చేస్తేనే పార్టీ బలంగా ఉంటుందని చెప్పారు మూడు నెలలకు ఓసారి పార్టీ సంస్థాగత మీటింగ్ పెట్టుకుందాం అన్నారు నెలకోసారి మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేసుకుందాం అన్నారు మండల అధ్యక్షులు ,బ్లాక్ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులను నియమించుకుందాం అన్నారు అనుబంధ సంఘాలు ,మహిళా సంఘాల కార్యవర్గం ఏర్పాటు చేసుకుందాం అన్నారు అక్కన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర స్థాయిలోనే మంచి పేరు ఉండేలా నిలబెట్టు కుందాం అన్నారు మన గ్రామం ,మండలంలో ఏ సమస్య వచ్చినా నా దృష్టికీ తీసుకురండని చెప్పారు సాంక్షన్ అయిన పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశిస్తున్న అన్నారు హుస్నాబాద్ టౌన్ అభివృద్ధి చేస్తున్నాం.. ఎల్లమ్మ చెరువు అభివృద్ధి చేస్తున్నాం అన్నారు అక్కన్న పేట మండలంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు .మీకు ఏ సమస్య ఉన్న ఒక ఎస్ఎంఎస్ చేయండి.హైదరాబాద్ వచ్చినా హుస్నాబాద్ వాళ్ళకే ప్రాధాన్యత ఇస్తున్నాం అన్నారు ఎక్కడికి వెళ్ళినా హుస్నాబాద్ గౌరవాన్ని పెంపొందించితా అన్నారు విద్యా వైద్యం రోడ్లు ఉపాధి అవకాశాలుకు ప్రాధాన్యత ఇస్తున్నాం అన్నారు పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తున్నాం అన్నారు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరించండి..అని మంత్రి అన్నారు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను తీసుకెళ్లాలి ప్రతి గ్రామంలో మెజార్టీ రావాలి సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి సింగల్ విండో అన్ని కాంగ్రెస్ పార్టీ గెలవాలి అన్నారు ప్రజా సమస్యలపై ప్రజలకు అండగా నిలబడాలి అన్నారు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే ఎక్కువగా హుస్నాబాద్ నియోజకవర్గానికి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నాం అన్నారు ఎన్నికల తర్వాత వేరే పార్టీ వాళ్లను జాయిన్ చేసుకోలేదన్నారు ఈమీరు బలపడాలని కోరుకుంటా ఎవరైనా పార్టీలోకి వస్తా అని చెప్పినా అందరూ కలిసి ఈయన వస్తే పార్టీకి లాభం అంటేనే చేర్పించుకుంట అన్నారుఇందిరమ్మ ఇల్లు పేదలల్లో పేదలకు అందుతాయి.. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు ఇప్పటికే కేటాయించాం అన్నారు కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయి.. ఒక సిద్దిపేట జిల్లాలోని 45 వేల మంది యూనిట్లు కొత్త రేషన్ పెరిగాయి అన్నారు . అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు వస్తున్నాయి అన్నారు సన్న బియ్యం పంపిణీ పై అపూర్వ స్పందన వస్తుంది. అన్నారు మహబూబ్నగర్ జిల్లాలో 12,600 కోట్లతో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని ప్రారంభించము అన్నారు రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ పూర్తి చేసాం అన్నారు గౌరవెల్లి కాలువల నిర్మాణ పూర్తి చేస్తాం..ప్రతి ఎకరాకు నీరు అందిస్తాం కాల్వలను అడ్డుకునే ప్రయత్నంచేయొద్దన్నారు పార్టీ సంస్థాగత అభివృద్ధి , స్థానిక సంస్థల ఎన్నికల్లో ఊరూర కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని సూచించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్, సన్న బియ్యం పంపిణీ,సన్న వడ్లకు బోనస్,ఇందిరమ్మ ఇళ్లు ,కొత్త రేషన్ కార్డులు, రెండు లక్షల రైతు రుణమాఫీ, ఏడాది కాలంలోనే 60 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ ,గిరిజనలకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాలు కొనసాగిస్తుందని వీటిని గ్రామగ్రామాన ప్రజల్లో వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# దైనందిక జీవితంలో వ్యాయామం తప్పనిసరి

**కలెక్టర్ మను చౌదరి**

**సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట రంగనాయక సాగర్ ప్రాజెక్టు పై సిద్దిపేట రన్నర్సఅసోసియేషన్ ఆధ్వర్యంలో జులై 27న జరిగే హాఫ్ మారథాన్ వాల్ పోస్టర్ జిల్లా కలెక్టర్ మను చౌదరి పోలీస్ కమిషనర్ అనురాధ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో ఉత్సాహవంతులైన యువతి, యువకులు పాల్గొనాలని సూచించారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వ్యాయామం రన్నింగ్ ,చేయాలన్నారు. ఇప్పటికే హాఫ్ మారతాన్ డిజిటల్ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు ఆసక్తి గల అభ్యర్థులు ప్రతినిత్యం వివిధ రకాల వ్యాయామాలు చేస్తున్నవారు ఈ రన్ లో పాల్గొనాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్నటువంటి క్రీడాకారుల్లో మారతాన్ పరుగు తెలియజేయుటకు ,ప్రోత్సాహపరిచేందుకే హాఫ్ మారథాన్ రన్ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇది గ్రామీణ క్రీడాకారులకు గొప్ప అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజు సభ్యులు హరికృష్ణ,నారాయణరెడ్డి, రాజిరెడ్డి, రమేష్, లింగారెడ్డి, శ్రవణ్ రెడ్డి, జీవన్ రెడ్డి, కృష్ణారెడ్డి శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.



# గడువులోగా సీఎంఆర్ పూర్తి చేయాలి

**సిద్దిపేట అర్బన్:**

జిల్లాలోని మిల్లర్లతో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ 2024 25 సిఎంఆర్ బాకీ ఉన్న మిల్లర్ల తో కలెక్టరేట్లో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఖరీఫ్ 2024 25 లో 126 మిల్లులకి ధాన్యం ఇవ్వడం జరిగిందని మిల్లర్లు 1,91,769 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ డెలివరీ కి గాను 1,17,549 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ డెలివరీ చేయడమైనది ఇంకను 74,221 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ డెలివరీ చేయవలసి ఉన్నది. సిఎంఆర్ డెలివరీ చేయుటకు గడువు ఈ నెల31తో ముగుస్తుంది. కావున మిల్లర్లు అందరూ గడువులోపు సీఎంఆర్ డెలివరీ పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు. గడువులోపు సీఎంఆర్ డెలివరీ చేయని మిల్లర్లపై అగ్రిమెంట్ కండిషన్స్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అడిషనల్ కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లైస్ ప్రవీణ్, డిసిఎస్ఓ ఇంచార్జ్ సాయి రవి, ఇతర సివిల్ సప్లైస్ అధికారులు పాల్గొన్నారు.



# కేటీఆర్ సహకారంతో స్వదేశానికి చేరుకున్న ఖానాపూర్ నియోజకవర్గంకు చెందిన పలువురు.

**కేటీఆర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు**

**సిద్దిపేట బ్యూరో:**

మలేసియా జైలులో ఉన్న ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం మండలంలోని లింగాపూర్‌కు చెందిన నరేశ్, భాస్కర్, శంకర్, రాజేశ్వర్, శ్రీనివాస్, దస్తురాబాద్ మండలంలోని మున్యాలకు చెందిన రవీందర్‌లను స్వదేశానికి మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీసుకువచ్చారు. నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ చొరవతో మలేసియా దేశ అధికారులతో మాట్లాడి స్వదేశానికి కేటిఆర్ రప్పించారు . ఇటీవల మలేసియాకి వెళ్లి జైల్లో ఉన్న ఖానాపూర్ వాసులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేసిన జాన్సన్ ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని నంది నగర్ నివాసంలో కేటీఆర్ ను కలిసి, మీరు లేకుంటే మా జీవితం లేదు అంటూ కంటతడి పెట్టి, భావోద్వేగానికి గురయ్యారు. వారికి తన సహాయ సహకారాలను అందిస్తానని భరోసా ఇచ్చారు. మాకు అన్ని విధాలుగా అండగా ఉన్న కేటీఆర్ కు జీవితాంతం రుణపడి ఉంటామంటున్న భాదితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.




# ఇంజనీరింగ్ కళాశాలల ఫీజు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి: ఏబీవీపీ

**సిద్దిపేట మే 21:**

ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను పెంచొద్దని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ బీరకాయల వివేక్ మాట్లాడుతూ "రాష్ట్రంలో మూడేళ్లకు ఒకసారి పెరిగే ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను ఇష్టారీతిన పెంచడానికి ప్రతిపాదనలు పంపిన టిఏఎఫ్ఆర్సి నిర్ణయాన్ని ఎబివిపి తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. కళాశాలలు తప్పుడు అడిట్ లెక్కలు చూపిస్తూ ఫీజులు పెంచుకొని పేద విద్యార్థుల దగ్గర లక్షలకు లక్షలు డబ్బులు వసూలు చేయడానికి సిద్ధం అవుతున్నాయి అని అన్నారు. టి ఏ ఎఫ్ ఆర్ సి పంపిన ప్రతిపాదనలను విద్యాశాఖ ఉన్నత అధికారులు తిరస్కరిస్తూ చివాట్లు పెట్టారన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజుల పెంపును ఆశాస్త్రీయబద్ధంగా పెంచడానికి అనుమతి అడుగుతున్నాయి అన్నారు .డిమాండ్ లో ఉన్న కోర్సులకు లక్షల రూపాయలు డొనేషన్ల పేరుతో వసూలు చేస్తూ ఉన్నాయి అయినప్పటికీ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యాల దాహం తీరకుండా ప్రభుత్వానికి ఫీజులు పెంపు చేయమని తప్పుడు లెక్కలు సమర్పించడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు.ఇంజనీరింగ్ బి కేటగిరి అడ్మిషన్లను కూడా మెడికల్ కాలేజీల విధానం వలె ఆన్లైన్లో నిర్వహించాలని ఎబివిపి డిమాండ్ చేస్తుందన్నారు. టీచింగ్ ,నాన్ టీచింగ్ ,లైబ్రరీ ,ల్యాబ్స్ ఇలా ఎటువంటి వసతులు లేకున్నా తప్పుడు ఆడిట్ రిపోర్ట్స్ తో దోచుకోవడానికి సిద్ధం అవుతున్నాయి ప్రైవేట్ కళాశాలలు అని,కొన్ని కళాశాలలు ఏకంగా 2 లక్షలు పెంచుకునేందుకు ప్రతిపాదనలను పెట్టిందన్నారు .ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల తీరు చూస్తుంటే పేద ,మధ్య తరగతి విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య అందని ద్రాక్ష లాగా మారేలా ఉందని ,ఒక వైపు కళాశాలలు ఫీజులు పెంచుతుంటే మరోవైపు ప్రభుత్వం నుంచి వచ్చే ఫీజు రీయింబర్స్మెంట్ మాత్రం పెంచక విద్యార్థుల జేబులో నుండి డబ్బులు కట్టే పరిస్థితి నెలకొందన్నారు.వెంటనే విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి పేద విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్య అందుబాటులో ఉండే విధంగా ఫీజులను నిర్ణయించాలని ఎబివిపి డిమాండ్ చేస్తుందన్నారు. తప్పుడు ఆడిట్ లెక్కలు చూపించిన కళాశాలలను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలన్నారు. కళాశాలలు సమర్పించిన ఆడిట్ రిపోర్టు పై సమగ్ర విచారణ జరిపి కళాశాలల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నాణ్యత ప్రమాణాలు పాటించని కళాశాలల పైన చర్యలను తీసుకోవాలని ఎబివిపి విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పరుశురాం, జోనల్ ఇంచార్జి అనీష్, డిగ్రీ కళాశాల అధ్యక్షుడు భాను ప్రసాద్,అభినయ,కార్తీక్, గణేష్ , అఖిల్ , పవన్, విఘ్నేష్, శ్రీకాంత్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదిపూర్ లో ఘనంగా హనుమాన్ శోభయాత్ర



**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధిమే:21**

గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామంలో హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా హనుమాన్ శోభయాత్రను నిర్వహించారు. గ్రామంలోని రామాలయం దేవాలయం నుండి గ్రామం లో వీధి గుండాఊరేగింపు నిర్వహించారు.శ్రీసీతరాములలక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాలను పల్లకిలో సుందరంగా అలంకరించిన స్వామివారిని భజనలు చేస్తూజై శ్రీరామ్ శ్రీ ఆంజనేయం అంటూ నినాదాలు చేస్తూమాలదారులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని ఊరేగించారు, శోభయాత్రఅత్యంతశోభయానమనంగాజరగగామహిళలు మంగళహారతులుఇస్తూటెంకాయలుకొట్టిస్వామివారికి మొక్కలు చెల్లించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా హనుమాన్ మాలదారులు మాట్లాడుతూ స్వామి భక్తులు అందరి సహకారంతో ఈ వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# అష్టకష్టాలను తొలిగించే దైవం హనుమంతుడు...!

## జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ గురుస్వామి

**సిద్దిపేట పవర్ చిన్నకోడూర్ మే 21:**

ఆంజనేయస్వామిని హిందూ ధర్మంలో రక్షకుడు, విజయ ప్రదాత, అడ్డంకులను తొలగించే దేవుడిగా భావిస్తారు అని గురుస్వామి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు.హనుమాన్ దీక్ష పురస్కరించుకుని మంగళవారం రాత్రి హనుమాన్ మలాధారణ స్వాములు చిన్నకోడూర్ మండల కేంద్రంలో ఆంజనేయస్వామి శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ హనుమంతుడు విధేయత, శౌర్యం, బలానికి ప్రతీకగా నిలుస్తారు అని, ఆంజనేయుడు తన భక్తులను, శ్రీరాముని రక్షించేందుకు ప్రయత్నించాడు అని ఆయన భక్తులకు అపాయాలు రాకుండా రక్షిస్తాడు అని అన్నారు. ఆంజనేయుడు తనని నమ్మిన వారికీ సమస్త విజయాలను ప్రసాదిస్తాడని ప్రజలు నమ్ముతారు. ఆంజనేయుడు ప్రతి అడ్డంకిని తొలగించి, భక్తులకు సంతోషం, ప్రశాంతతను ప్రసాదిస్తాడన్నారు. ఆంజనేయుడిని ఆరాధించేవారు, ఆయన యొక్క విధేయత, శౌర్యం బలం, రక్షణ కోసం ఆయనను కొలుస్తారు అని అన్నారు. హనుమాన్ శోభయాత్ర ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాముని ఉమేష్ చంద్ర, మాజీ ఎంపిటిసి పానుగంటి శారద రమేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, గ్రామ పెద్దలు, హనుమాన్ స్వాములు దయ్యాల పవన్, రాగిరి సాయి కుమార్, జంగిటి సాయి కిరణ్, మిట్టపల్లి సాయి తేజ, రాగిరి శివ, కోరమేన ప్రసాద్, జంగిటి రాజు, చెరుకు హరీష్, పిల్లి విజయ్, ఎయ్య రమేష్, ఇట్టమేన రవికుమార్, పిల్లి కుమార్, రజినీకాంత్, దయ్యాల నాగరాజు, వినయ్ గౌడ్, కొరిమి అరుణ్ కుమార్, రవితేజ, గొట్టిపర్తి శ్రీనివాస్, ఇట్టమేన గోపి, విష్ణు, పెదివిరి రాకేష్ రెడ్డి, గుండు అభినవ్, పూసల అవినాష్, పెసరి కౌశిక్ తదితరులు ఉన్నారు.

# 'పొన్నం' లేఖకు గడ్కరి స్పందన


NITIN GADKARI

Minister
Road Transport and Highways
Government of India

09th May, 2025

Dear Shri Ponnam Prabhakar Ji,

I am in receipt of your letter no. 342/M(T&BCW)/2025 dated 05.05.2025 regarding proposal for conversion of road from double lane to four lane Husnabad to Janagaon via Akkannapet.

I am having the matter looked into for action.

With regards,

Yours,
(Nitin Gadkari)

Shri Ponnam Prabhakar
Hon'ble Minister for Transport,
BC Welfare,
Government of Telangana,

**సిద్దిపేట అర్బన్:** రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖకు కేంద్ర జాతీయ రహదారులు, రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. హుస్నాబాద్ నుండి అక్కన్నపేట మీదుగా జనగామ జిల్లా కేంద్రం వరకు డబుల్ లేన్ గా ఉన్న రోడ్డు నాలుగు లేన్ ల రోడ్డు గా మార్చాలని కేంద్ర మంత్రికి పొన్నం రాసిన లేఖ రాశారు. హుస్నాబాద్ నుండి అక్కన్నపేట మీదుగా జనగామ జిల్లా కేంద్రం వరకు డబుల్ లేన్ రోడ్డు నాలుగు లేన్ రోడ్డుగా మార్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. మే 5 వ తేదీన నితిన్ గడ్కరీకి రాసిన లేఖలోని ప్రధాన అంశాలు ఇవే..హుస్నాబాద్ నుండి జనగాం వరకు డబుల్ లేన్‌గా ఉన్న 52 కిలోమీటర్లు ఉన్న రహదారి నాలుగు లేన్‌లుగా అప్‌గ్రేడేషన్ చేయాలి. హుస్నాబాద్ నుండి జనగాం వెళ్లే రహదారి కరీంనగర్, సిద్దిపేట, జనగాం జిల్లాలను కలిపే హుస్నాబాద్ పట్టణం గుండా వెళుతుంది. ఇది ముఖ్యమైన రహదారులైనా హైదరాబాద్ కరీంనగర్‌రామగుండం రోడ్ (ఎస్ హెచ్ 1) నుండి ఎల్కతుర్తిసిద్దిపేట రోడ్ (ఎన్ హెచ్ 765 డీ జి), జనగాంఎన్ హెచ్ 36 ఇది ఆరు మండల ప్రధాన కార్యాలయాలకు, మూడు అసెంబ్లీ ప్రధాన కార్యాలయాలకు,రెండు జిల్లా ప్రధాన కార్యాలయాలకు ఒక ముఖ్యమైన రహదారి కనెక్టివిటీ, మూడు ముఖ్యమైన జాతీయ రహదారులను కలుపుతుంది. కరీంనగర్ నుండి జనగాంకి ఇప్పుడు అతి చిన్న మార్గం ఉంది. దీంతో ఈ రహదారిపై అంతర్రాష్ట్ర వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న రహదారి గుండా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్, గౌరవెల్లి ప్రాజెక్ట్ కింద వ్యవసాయపరంగా సంపన్నమైన, బాగా అభివృద్ధి చెందిన ప్రాంతం. ప్రతిపాదిత జాతీయ రహదారి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన కొమరవెల్లిలోని మల్లన్న దేవాలయం, కొలనుపాకలోని జైన దేవాలయం , యాదాద్రిలోని నర్సింహ స్వామి దేవాలయాలను కలుపుతుంది. ప్రధాన పట్టణాలైనా కరీంనగర్‌కొత్తపల్లిచిగురుమామిడిహుస్నాబాద్‌అక్కన్నపేట్‌తరిగొప్పులనర్మెట్టవడ్లకొండజనగామను కలుపుతుందని పొన్నం లేఖలో తెలిపారు.